రామయ్యకు నిత్య కల్యాణం

నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, మే 23: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం లోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామి వారికి నిత్య కల్యాణం నిర్వహించారు. తెల్లవారు జామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

పెద్దమ్మగుడిలో చండీహోమం

హోమంలో పాల్గొన్న భక్తులు

పాల్వంచ రూరల్, మే 23 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో అర్చకులు గురువారం చండీహోమాన్ని వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుంచి ఊరేగింపుగా యాగశాలకు తీసుకొచ్చి మండపారాధన, గణపతి పూజలు చేశారు. అనంతరం చండీ హోమం చేసి పూర్ణాహుతి జరిపారు. 30మంది దంపతులు హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారికి 108 సువర్ణపుష్పాలతో అర్చన చేశారు.

విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, మే 23 (నమస్తే తెలంగాణ) : ఈ ఏడాది వానకాలం సీజన్‌లో మంచి వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ ప్రకటించిందని, విత్తన కొనుగోళ్లలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందర్ రావు అన్నారు. హైదరాబాద్ నుంచి జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబూరావు, ఇతర అధికారులతో ఆయన సమీక్షించారు. నాణ్యమైన విత్తన సేకరణ కోసం రైతుల్లో అవగాహన కల్పించే దిశలో గ్రామాల వారీగా వ్యవసాయ అధికారులు సందర్శన షెడ్యూల్ ఖరారైందని అన్నారు. డివిజన్ స్థాయిలో సహాయ వ్యవసాయ సంచాలకులు, మండలస్థాయిలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

అశ్వారావుపేట, మే 23: ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమవుతాయి. ఈ నెల 31 వరకు కొనసాగుతాయి. అశ్వారావుపేటలో రెండు కేంద్రాలను (ప్రభుత్వ జూనియర్ కళాశాల, వీకేవీడీఎస్ రాజు జూనియర్ కళాశాల) అధికారులు ఏర్పాటు చేశారు. రోజుకు రెండు చొప్పున పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్టియర్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు జరుగుతాయి.

నేడు విద్యుత్ అంతరాయం

ఇల్లెందు రూరల్, మే 23: ఇల్లెందులో గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రాము ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ టౌన్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు వడ్డెర బజార్, ఇందిరానగర్, సంజయ్‌నగర్, ప్రభుత్వాసుపత్రి ఏరియా, నెంబర్ 2 బస్తీ, సీతారామ టాకీస్, పోలీస్‌స్టేషన్, శివాలయం ఏరియా, అంబజార్ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు టేకులపల్లి ఎంపీపీ ఎన్నిక

టేకులపల్లి, మే 23: టేకులపల్లి ఎంపీపీ ఎన్నికను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఎంపీపీ పదవి ఖాళీ అయిందన్నారు. శుక్రవారం ఉ దయం 11.00 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఎంపీటీసీలం తా సకాలంలో హాజరు కావాలని కోరారు.

విజన్ ఉన్న రాకేశ్‌రెడ్డికి పట్టం కడుదాం

దమ్మపేట: ప్రచారం చేస్తున్న మెచ్చా

టేకులపల్లి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చుంచుపల్లి: మాట్లాడుతున్న జయరాంనాయక్

లక్ష్మీదేవిపల్లి: ప్రచారం చేస్తున్న నాయకులు

చుంచుపల్లి, మే 23 : నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి మంచి విజన్ ఉన్న వ్యక్తి అని, పట్టభద్రులంతా రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టం కట్టాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం చుంచుపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువనేత మూడ్ జయరాం నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిట్స్ పిలానీ రాజస్థాన్‌లో గ్రాడ్యుయేట్ పట్టాను పొందిన విద్యావంతుడు, నవశకానికి నాంది, ప్రగతి రథచక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను స్వయంగా రచించిన మేధస్సు కలిగిన నాయకుడు రాకేశ్‌రెడ్డి అని అన్నారు.

లక్ష్మీదేవిపల్లి, మే 23 : బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ లక్ష్మీదేవిపల్లి మండలంలోని ప్రశాంత్‌నగర్, లోతువాగు, శేషగిరినగర్, 253, 254, 255 బూత్‌లలో గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, ప్రశాంత్‌నగర్ మాజీ సర్పంచ్ కోరెం చంద్రశేఖర్, లోతువాగు మాజీ సర్పంచ్ పడగ ప్రశాంత్, రజాక్ శేషగిరినగర్ మాజీ సర్పంచ్ కిషన్, ప్రశాంత్‌నగర్ మాజీ వార్డు సభ్యుడు చిర్రా వెంకన్న, చిన్న, శ్రీను, శశి, ఉప్పాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్: ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

సారపాక: ప్రచారం చేస్తున్న నాయకులు

కొత్తగూడెం అర్బన్, మే 23 : కొత్తగూడెం మేదరబస్తీ 19వ వార్డులో ఉన్న పట్టభద్రులను కలిసి పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి నరసింహారావు, పొన్నబోయిన కుమార్, బండి దామోదర్, ఆవుల ప్రవీణ్‌కుమార్, బత్తుల రాజేష్న్త్, వెలిశాల వేణు, బండారి శివ, దేవరకొండ శ్రీను, కే.ప్రదీప్ పాల్గొన్నారు. 24వ వార్డులో బీఆర్ఎస్ ఇన్‌చార్జి మిట్టపల్లి కిరణ్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

పాల్వంచ, మే 23 : పట్టణ పరిధిలోని ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ అండ్ సివిల్ ఓఅండ్ఎం, కేటీపీఎస్ 5,6 దశల కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. దరిమెళ్ల మురళీకృష్ణ, రమేశ్, సహీఫ్ ఉల్లా, శ్రీనివాస్, లింగరాజు, సురేశ్, శ్రీను, ఉదయ్ పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డి గెలుపునకు విస్తృత ప్రచారం

భద్రాచలం, మే 23: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మానె రామకృష్ణ, ఆకోజు సునీల్ గురువారం భద్రాచలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులకు నమూనా బ్యాలెట్ పత్రాన్ని అందించారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై వందల కేసులు ఉన్నాయని చెప్పారు. అన్ని వర్గాలకు ఉపయోగపడే విద్యావంతుడైన ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

టేకులపల్లి, మే 23: రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్‌రావు, వరప్రసాద్ గౌడ్ గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం చేశారు. నాయకులు మాలోత్ పూల్‌సింగ్, భూక్యా రాజా, బోడ ప్రసాద్, భిక్షమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సారపాక, మే 23: రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం స్థానిక ఇరవెండి గ్రామంలో ప్రచారం చేశారు. జలగం జగదీష్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొర్సా లక్ష్మి, బిక్కసాని శ్రీనివాసరావు, కొనకంచి శ్రీను, చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట, మే 23: రాకేష్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, ఉయ్యాల చినవెంకటేశ్వరరావు, ఉయ్యాల లక్ష్మినారాయణ, గాజుబోయిన ఏసు, యార్లగడ్డ శ్రీను, జిన్నా తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

విజయదుర్గకు ఆర్థిక సాయం చేస్తున్న టీఆర్‌వీకేఎస్ నాయకులు

పాల్వంచ, మే 23 : పేద విద్యార్థినికి కేటీపీఎస్ కాంప్లెక్స్‌లోని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నాయకులు ఆర్థికసాయం అందించారు. పాల్వంచ మండలం దంతెలబోర గ్రామానికి చెందిన వంటసాల విజయదుర్గ ఉన్నత చదువులకు డబ్బులు లేక ఇంటివద్దనే ఉంటున్నది. విషయం తెలుసుకున్న టీఆర్‌వీకేఎస్ నాయకులు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. రూ.37 వేలు సేకరించి టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, జెన్కో సెక్రటరీ చారుగుండ్ల రమేశ్ చేతుల మీదుగా గురువారం విద్యార్థినికి అందించారు. కార్యక్రమంలో దంచనాల రాంబాబు, ఆర్.శ్రీనివాస్, తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, కోటిలింగం పాల్గొన్నారు.

డీఎంఎఫ్టీ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం, మే 23 (నమస్తే తెలంగాణ): జిల్లాలో జరుగుతున్న డీఎంఎఫ్‌టీ పనులపై కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో డీఎంఎఫ్టీ ద్వారా పనులు చేపడుతున్న పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం సాయంత్రంలోగా పనుల పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీవో విద్యాచందన, పంచాయతీరాజ్ ఈఈ, ఆర్‌డ్‌బీ ఈఈ, మిషన్ భగీరథ ఈఈ, మున్సిపల్ కమిషనర్లు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పునఃప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించాలి

పాఠశాలల పునఃప్రారంభం నాటికి విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించే విధంగా త్వరితగతిన తయారీ చేపట్టాలని కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెంలోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఏకరూప దుస్తుల తయారీని పరిశీలించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 63,399 విద్యార్థులు ఉండగా 1,26,677 మీటర్ల క్లాత్ అవసరం ఉండగా ఈ నెల 20వ తేదీన 1,16,167 మీటర్లు జిల్లా కేంద్రానికి చేరకుందని, ఇంకా 10,510 మీటర్ల క్లాత్ రావాల్సి ఉందని అన్నారరు. 23 మండలాలకు పంపిణీ చేశామని, 93 మహిళా శక్తి కుట్టు బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థుల వారీగా కొలతలు తీసుకొని తయారీ చేస్తున్నారన్నారు. ఏకరూప దుస్తుల తయారీలో ఆలస్యం అయితే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, డీఈవో వెంకటేశ్వరచారి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు కేంద్రాలను సందర్శించి మాట్లాడుతున్న కలెక్టర్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల తనిఖీ

పనులను పరిశీలించి మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం టౌన్, మే 23: కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలం వేపలగడ్డ ఎంపీపీఎస్ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను కలెక్టర్ ప్రియాంక ఆల గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో చేసిన పనులను పరిశీలించారు. ఎలక్ట్రికల్ పనులు, విద్యుత్ తీగెలు బయటకు వేలాడటం గమనించి పనులు తాత్కాలికంగా చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. తిరిగి మళ్లీ పాఠశాల తనిఖీకి వస్తానని, పనులు అన్ని నాణ్యతా పాటిస్తూ శాశ్వత ప్రాతిపదికన పనులు పూర్తి కావాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంచినీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, లైట్లు అన్ని సౌకర్యాలు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, తహసీల్దార్ శిరీష, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ మేట్ ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతున్న రజిని

పినపాక, మే 23: మండలంలోని ఏడూళ్ళబయ్యారం పంచాయతీలో ఉపాధి హామీ పథకం మేట్ బూర రజిని గురువారం సాయంత్రం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. మణుగూరులోని 100 పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. రజిని, గత ఐదేళ్లుగా మేట్‌గా పనిచేస్తున్నది. ఆమె భర్త రమేష్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా ఉన్నాడు. మస్టర్లు వేసే విషయంలో రజినికి, మరో మేట్‌కు మధ్య ఇటీవల గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో మనోవేదనను తట్టుకోలేని రజిని, గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. తన భార్య ఆత్మహత్యాయత్నానికి కాంగ్రెస్ నాయకుడి బెదిరింపులే కారణమని రజిని భర్త బూర రమేష్ ఆరోపించాడు. మస్టర్లు వేసే విషయంలో జరిగిన గొడవను సాకుగా చూపించి, రజినిని విధుల నుంచి తొలగించేందుకు ఆ నాయకుడు ప్రయత్నించాడని, దీనిని తట్టుకోలేకనే ఆమె ఆత్మహత్యకు యత్నించిందని చెప్పాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నాడు.

ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న మధువరన్

ఇల్లెందు రూరల్, మే 23: ఏఎన్ఎంలు తప్పనిసరిగా నాన్ కమ్యూనికబుల్ డీసీజెస్(ఎన్‌సీడీ) స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని ఎన్‌సీడీ పీవో మధువరన్ అన్నారు. మండలంలోని కొమరారం, రొంపేడు, ఇల్లెందు యూఎఫ్‌డబ్ల్యూసీ పీహెచ్‌సీలలోని ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీఎస్, సూపర్‌వైజర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీపీ, షుగర్, గుండె, శ్వాసకోశ వంటి దీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నదని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. పీహెచ్‌సీ వైద్యులు లోహిత, ప్రియాంక పాల్గొన్నారు.

అధికారులతో సీఎండీ సమీక్ష

పాల్వంచ, మే 23 : టీఎస్ జెన్కో, ట్రాన్స్‌కో సీఎండీ రిజ్వీ గురువారం రాత్రి ఎన్‌పీడీసీఎల్ అధికారులతో పాల్వంచలోని జెన్కో ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం రాత్రి పాల్వంచకు చేరుకున్న ఆయనకు ట్రైనింగ్ సెంటర్ సీఈ శ్రీనివాసరావు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఉన్నతాధికారులతో సుమారు రెండుగంటలపాటు సమీక్షించారు. శుక్రవారం ఉదయం మణుగూరులోని భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను సందర్శించనున్నారు. ఆయనవెంట జెన్కో డైరెక్టర్ అజయ్, సీఈలు ఉన్నారు.

బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ పరిశీలన

బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలిస్తున్న డైరెక్టర్లు

మణుగూరు టౌన్, మే 23: సింగరేణి మణుగూరు ఏరియాలో గురువారం సంస్థ డైరెక్టర్లు శ్రీనివాస్ (ఆపరేషన్స్-పా), వెంకటేశ్వర రెడ్డి (పీఅండ్‌పీ) పర్యటించారు. ఓసీ, పీకే ఓసీ-4 ఉపరితల గనుల వ్యూ పాయింట్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అధికారులు నర్సిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, శ్యాంసుందర్, వీరభద్రుడు, సురేశ్, రాజేశ్వరరావు, షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహిత జీవన శైలి అవసరం

మాట్లాడుతున్న జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, మే 23: పర్యావరణహిత జీవన శైలి అవసరమని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. జీఎం కార్యాలయంలో గురువారం పర్యావరణ దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను రక్షించేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలన్నారు. పర్యావరణహిత జీవన శైలిని అందరం అలవర్చుకుందామని అన్నారు. అధికారులు మల్లారపు మల్లయ్య, నర్సింహరాజు, జీవీ మోహన్‌రావు, బాలాజీనాయుడు, ధనుంజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

చండ్రుగొండ ఆసుపత్రిలో డాక్టర్ భాస్కర్ నాయక్

చండ్రుగొండ/అన్నపురెడ్డిపల్లి, మే 23: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. ఆయన గురువారం చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేశారు. రోగులతో, గర్భిణులతో నేరుగా మాట్లాడారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కనకం తనూజ, డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే షాపులను సీజ్‌చేస్తాం

మాట్లాడుతున్న ఏవో రఘుదీపిక

జూలూరుపాడు, మే 23: విత్తన దుకాణాదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించకుంటే షాపులను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయశాఖాధికారి రఘుదీపిక పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో గురువారం విలేకరులతో ఆమె మాట్లాడారు. షాపు నిర్వాహకులకు అనుమతి తప్పనిసరి అని, రైతులకు విక్రయించిన వెంటనే బిల్లు అందజేయాలని సూచించారు. బిల్లు ఇవ్వకుంటే రైతులు నేరుగా వ్యవసాయశాఖ అధికారికి గాని, పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. విత్తన దుకాణాల్లో స్టాక్ వివరాలు, ధరలను ప్రదర్శించాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు ఉంటాయన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వాహన నిర్వహణ టెండర్ల స్వీకరణ

ఇల్లెందు రూరల్, మే 23: సింగరేణి ఇల్లెందు ఏరియా వర్క్‌షాపులో 2 డబ్ల్యూడీ క్యాంపర్ జీప్ నిర్వహణకు టెండర్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జీఎం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. నాన్ ఏసీ 2 డబ్ల్యూడీ క్యాంపర్ వాహనం నెల మొత్తంలో వెయ్యి కిలోమీటర్లతో పాటు ప్రతి రోజూ 12 గంటలు పనిచేయాలని పేర్కొన్నారు. కాల పరిమితి ఐదేళ్లు ఉంటుందని తెలిపారు. జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగంలో ఫీజు రూ.590 చెల్లించి జీఎం కార్యాలయంలో ఫైనాన్స్ విభాగంలో దరఖాస్తు తీసుకోవచ్చని పేర్కొన్నారు. జూన్ 15న సాయంత్రం 4:30 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఓసీ ప్రభావిత ప్రాంత వాసులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని వెల్లడించారు. మాజీ కార్మికులు, నిరుద్యోగుల పిల్లలకు రెండో ప్రాధాన్యత, ఓసీ ప్రభావిత ప్రాంత నిరుద్యోగులకు మూడో ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. దరఖాస్తుదారులు తగిన ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలతో పర్చేజ్ విభాగంలో సంప్రదించవచ్చని సూచించారు.

లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కాలేజ్
2024 ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులతో అపూర్వ విజయం... అద్భుత సంచలనం...లిటిల్‌ఫ్లవర్స్ కే సొంతం!
Intermediate 2nd Year -2024
STATE TOP MARKS 989 Suhana Afza H.T.No.2444203388 MPC
STATE TOP MARKS 988 V.Pravalika H.T.No.2444203303 MPC
STATE TOP MARKS 986 Md.Shama Ara H.T.No.2444202802 BiPC
MPC, BIPC, CEC, HEC, MEC E/M & T/M
అడ్మిషన్లు జరుగుచున్నవి
మెడికల్ కాలనీ, భద్రాచలం
Cell : 9866810122, 9121183410

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రేషన్ బియ్యం పట్టివేత

పట్టుకున్న రేషన్ బియ్యంతో పోలీసులు

అన్నపురెడ్డిపల్లి, మే 23: రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యాన్ ను పోలీసులు పట్టుకున్నారు. ఏఎస్సై సర్దార్ తెలిపిన వివరా లు... మండలంలోని గుంపెన గ్రామ రేషన్ షాపు నుంచి బి య్యాన్ని అక్రమంగా తరలించేందుకు యత్నిస్తున్నారన్న స మాచారంతో పోలీసులు అక్కడకు వెళ్లారు. 90 క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడ్ చేసిన వ్యాన్‌ను షాపు వద్ద గురువారం సాయం త్రం పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ బియ్యం విలువ రూ.1.17లక్షలు ఉంటుంది. ఐదుగురిపై కేసు నమోదైంది.

గుడుంబా స్థావరాలపై దాడులు

బూర్గంపాడు, మే 23: స్థానిక దోమలవాగు సమీపంలో గల గుడుంబా స్థావరాలపై ఆబ్కారీ అధికారులు గురువారం మూడు బృందాలుగా దాడులు చేశారు. సారా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని పారబోశారు.

కారు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

పాల్వంచ, మే 23 : పట్టణంలోని ఇందిరాకాలనీ వద్ద గురువారం కారు ఢీకొని చీరాల గురవయ్యకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మానికి చెందిన వై.రామారావు కారులో భద్రాచలం వెళ్లి తిరిగి ఖమ్మంవైపు వస్తుండగా ఇందిరాకాలనీ వద్ద కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న ఫుట్‌పాత్‌పైకి ఎక్కి స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ క్రమంలో రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఇందిరాకాలనీకి చెందిన గురవయ్యను కారు ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. ఎయిర్‌బెలూన్ ఓపెన్ కావడంతో కారులో ఉన్న ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. గురువయ్యను 108లో పాల్వంచ ప్రభుత్వాస్పత్రికి, అక్